క్లుప్తంగా

సమ్మె నోటీస్ అందజేత



స్టేషన్‌ఘన్‌పూర్: తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నేటి నుంచి చేపట్టనున్న సమ్మె నోటీస్‌ను నాయకులు సోమవారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ కొమురయ్యకు అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు గోరంట్ల యాదగిరి, పి.వెంకటేశ్వర్లు మాట్లాడారు. నిరసన కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సునీత, లవన్, జ్యోతి, రమేష్, రామతులసి, శ్రావణ్, రవి, సువర్ణరాణి, శ్రీలత, వెంకటస్వామి, రమేష్, సంధ్య పాల్గొన్నారు.

వినతి పత్రం..



తరిగొప్పుల: పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కారించాలని టీపీఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు భూక్య రాజేందర్ కోరారు. ఈ మేరకు జిల్లా కమిటీ ఆదేశాల మేరకు సోమవారం ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. భూక్య లింగం, అమనగంటి మహేందర్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు..

జనగామ రూరల్: పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు ఎంపీడీఓ సంపత్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. కన్నా రాజు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

- బీఆర్‌ఎస్ నాయకుల డిమాండ్



స్టేషన్‌ఘన్‌పూర్: ప్రభుత్వ గురుకుల పాఠశాల్లో నెలకొన్న సమస్యల్ని వెంటనే పరిష్కరించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్‌గౌడ్, బీఆర్‌ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ లకావత్ చిరంజీవినాయక్ డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్వీ గురుకుల బాట కార్యక్రమంలో భాగంగా ఘన్‌పూర్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యల్ని పరిశీలించేందుకు బీఆర్‌ఎస్, బీఆర్‌ఎస్వీ నాయకులు సోమవారం వెళ్లగా పాఠశాల గేట్‌కు తాళం వేయించిన ప్రిన్సిపాల్ వారిని లోనికి అనుమతించలేదు. దీంతో పాఠశాల గేట్ ఎదుట బీఆర్‌ఎస్, బీఆర్‌ఎస్వీ నాయకులు ధర్నా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తాటికొండ సురేష్, కనకం గణేష్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ చల్లా చందర్‌రెడ్డి, కుంభం కుమార్, మారెపల్లి ప్రసాద్, గాదె రాజు పాల్గొన్నారు.

జయప్రదం చేయండి



జనగామ రూరల్: ఈనెల 12న తలపెట్టిన చలో ఇందిరాపార్క్‌ను జయప్రదం చేయాలని జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి సాదం రమేశ్ అన్నారు. గొల్లకురుమల సమస్యలు పరిష్కారం కోసం జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సోమవారం కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. అనంతరం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మోటే దేవేందర్, సహాయ కార్యదర్శి కన్నెబోయిన బాలరాజు, జిల్లా ఉపాధ్యక్షులు గుండ వెంకటయ్య, జిల్లా కమిటీ సభ్యులు బూమాండ్ల కుమారస్వామి, బోళ్ల రాజ్ కుమార్, గద్ద రాజు, ఆవుల ప్రభాకర్. పంతంగి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

చర్యలు తీసుకుంటాం



చిల్పూరు: డ్రెయినేజీ నీరు రోడ్డు పైకి రాకుండా చర్యలు తీసుకుంటామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భూక్య రజిత అన్నారు. సాక్షి దినపత్రికలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు అనే శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనంతో చిల్పూరు ఆలయ చైర్మన్, పల్లగుట్ట వాసి పొట్లపల్లి శ్రీధర్‌రావు సందర్శించారు. వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్లు సక్రమంగా చేయకపోవడంతో ఇలా జరిగిందన్నారు. ఇకపై ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చూస్తానని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి బాపు నాయక్, నాయకులు చిర్ర నాగరాజు, రత్నాకర్ రెడ్డి, జీడి ఆనందం, అశోక్‌పాల్, జీడి రమేష్, బాసెట్టి హరిప్రసాద్, డాక్టర్‌సుధాకర్ తదితరులు ఉన్నారు.

శిథిలావస్థలో సహకార భవనం

- అద్దె భవనంలో కొనసాగుతున్న కంచనపల్లి పీఏసీఎస్ నిర్వహణ
- నూతన భవనం కోసం ఎదురుచూపులు



శిథిలావస్థలో ఉన్న కంచనపల్లిలోని సొసైటీ భవనం

రఘునాథపల్లి: రైతులకు వెన్నుముకగా ఉన్న మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం భవనం శిథిలావస్థకు చేరింది. గోడలకు పగుళ్లు పట్టి, పైకప్పు పెచ్చులూడుతుండటంతో ఆరు నెలల క్రితం అద్దె భవనంలోకి మార్చారు. సొసైటీకి సొంత భూములు ఉన్నా ఎరువులు నిల్వ చేసుకోవడానికి గోదాంలు కూడా లేవు. 1956లో జిల్లాలోనే మొట్టమొదట కంచనపల్లి సొసైటీ ఏర్పాటు కాగా, 1978లో భవనం నిర్మించారు. ప్రస్తుతం సొసైటీలో 6998 మంది సభ్యులు ఉన్నారు. భవనం శిథిలావస్థకు చేరి వర్షం పడిన ప్రతి సారి ఉరుస్తుండడంతో తీవ్ర ఇబ్బందులకుగురయ్యారు. శిథిల భవనం మరమ్మతుల కోసం సొసైటీ పాలకవర్గం తీర్మానాలు చేసి ప్రదిపాదించినా ఫలితం మాత్రం శూన్యం. నూతన భవన నిర్మాణానికి సరిపడా స్థలం ఉన్నా ప్రభుత్వం మంజూరు చేయడం లేదని సొసైటీ రైతులు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి సొసైటీకి పక్కా భవనం, గోదాంలు మంజూరు చేయాలని సొసైటీ రైతులు కోరుతున్నారు.

కొత్త భవనం నిర్మించాలి



సహకార భవనానికి కొత్త భవనం నిర్మించాలి. భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో అద్దె భవనంలో సొసైటీ నిర్వహిస్తున్నారు. సొసైటీకి పక్కా భవనం, గోదాంలు నిర్మించాలి. సొసైటీ స్థలంలో పెట్రోల్ బంక్ నిర్మిస్తామన్నారు. ఇప్పటి వరకు అతీగతీ లేదు. ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలి..

- రంగోజు ఈశ్వరయ్య, కంచనపల్లి

పక్కా భవనానికి ప్రతిపాదనలు పంపించాం



కొత్త భవనం నిర్మించాలని ప్రతిపాదనలు పంపించాం. శిథిల భవనం మరమ్మతుల కోసం ప్రతిపాదించినా అనుమతులు రాలేదు. వర్షం పడిన ప్రతిసారి నీళ్లు కారుతుండటంతో అద్దె భవనంలో సొసైటీ నిర్వహిస్తున్నాం. సమస్య ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకెళ్లాం.

- చీమలపాటి రవీందర్, సొసైటీ చైర్మన్

తాటిచెట్లు నరికిన వారిపై చర్య తీసుకోవాలి

- కేజీకేఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పలయ్య



తొలగించిన తాటిచెట్లను పరిశీలిస్తున్న ఉప్పలయ్య, గీత కార్మికులు

తరిగొప్పుల: కల్లుగీత కార్మికుల జీవనోపాధికి మూలమైన తాటిచెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం(కేజీకేఎస్) జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర ఉప్పలయ్య డిమాండ్ చేశారు. మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన నక్క లింగయ్య తాటి కల్లు పారే పది చెట్లను కూకటి వేళ్లతో సహాతొలగించగా ఆట్టి ప్రదేశాన్ని ఆయన సోమవారం పరిశీలించారు. కల్లు పారే చెట్లనే నరికివేయడంతో వాటిపై ఆధారపడిన గీత కార్మికులు నష్టపోయారని అన్నారు. నక్క లింగయ్యపై అబ్కారి శాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని,నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జొన్నగోని శ్రీనివాస్,బండపల్లి శంకరయ్య, బస్వగని మహేందర్, సమ్మయ్య, భాస్కర్, సదానందం, మల్లయ్య, అంజయ్య, సాయిలు, రాములు, శ్రీనివాస్, శేఖర్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు భూమిని పరిరక్షించాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో అన్యాక్రాంతం అవుతున్న గురవుతున్న వక్ఫ్‌బోర్డు భూమిని పరిరక్షించాలని కోరుతూ మండలంలోని శివునిపల్లికి చెందిన సీపీఐ జిల్లా నాయకుడు తోట రమేష్, బీజేపీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకుడు ఎం డీ.రహీంబేగ్ కోరారు. ఈ మేరకు మంగళవారం జనగామ కలెక్టరేట్‌లో వారు కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఘన్‌పూర్‌లో వారు విలేకర్లతో మాట్లాడారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో సర్వే నంబర్ 674లో ఐదు ఎకరాల నాలుగు గుంటలు, శివునిపల్లిలో 257 సర్వే నంబర్‌లో 12 గుంటల వక్ఫ్‌బోర్డు భూమి ఉందన్నారు. అయితే సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో వక్ఫ్‌బోర్డు భూమిని పలువురు అన్యాక్రాంతం చేసి గృహ నిర్మాణాలు చేసుకుంటున్నారన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి వక్ఫ్‌బోర్డు భూమికి హద్దులు ఏర్పాటు చేసి కబ్జాదారుల నుంచి రక్షించాలని వారు కోరారు.

కాంగ్రెస్‌వి 6 అబద్ధాలు.. 66 మోసాలు

- మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు



సభలో మాట్లాడుతున్న మార్తినేని ధర్మారావు



పట్టణంలో ర్యాలీ తీస్తున్న నాయకులు

జనగామ రూరల్: ఆరు అబద్ధాలు.. 66 మోసాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతుందని మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలపై బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గీతాశ్రమం నుంచి బైక్ ర్యాలీ చేపట్టి నిరసన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ధర్మారావు హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు, కొత్త రేషన్ కార్డుల ఊసే ఎత్తడం లేదన్నారు. కళ్యాణలక్ష్మీకి తులం బంగారం, వృద్ధులకు పింఛన్ పెంచలేదన్నారు. దేశంలో పేదలకోసం మోదీ ప్రభుత్వం పని చేస్తుంటే, కాంగ్రెస్‌కు మింగుడు పడటం లేదన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ప్రకాశ్‌రెడ్డి, రమేశ్, కేవీఎల్ఎన్ రెడ్డి, రమేశ్ , శివరాజ్ యాదవ్, రమేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బైక్ ర్యాలీ

నర్మెట: ఆరు అబద్ధాలు.. 66 మోసాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సాగుతుందని, ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన రేవంత్ సర్కార్ అన్ని వర్గాల వారిని మోసం చేసిందని బీజేపీ మండల అధ్యక్షుడు రంగు మురళి, పార్టీ జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పార్టీ శ్రేణులతో కలసి సోమవారం జిల్లా కేంద్రానికి బైక్ ర్యాలీ నిర్వహించిన వారు మాట్లాడారు.

జిల్లా సభకు తరలిన నాయకులు

తరిగొప్పుల: కాంగ్రెస్ గ్యారంటీల గారడి, ఆరు అబద్ధాలు..66 మోసాలు అనే నినాదంతో రాష్ట్ర ప్రభుత్వ పాలనను ఎండగడుతూ ప్రజలను చైతన్యవంతం చేసేందుకు జిల్లా కేంద్రంలో తలపెట్టిన బీజేపీ సభకు మండల నాయకులు తరలివెళ్లారు.

‘ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం’



స్టేషన్‌ఘన్‌పూర్: పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్‌లు

దేవరుప్పుల/బచ్చన్నపేట/జఫర్‌గఢ్/పాలకుర్తిటౌన్: ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికమని మాజీ సర్పంచ్‌లు ఆరోపించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మాజీ సర్పంచ్‌ల చలో అసెంబ్లీ కార్యక్రమానికి బయలుదేరకుండా వారిని ఆదివారం అర్ధరాత్రి, సోమవారం తెల్లవారుజామున ఆయా గ్రామాల్లో పోలీసులు ముందస్తు అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో పల్లెప్రగతి పథంలో భాగంగా గ్రామ ప్రజల మౌలిక వసతుల కోసం రూ. లక్షలు వెచ్చించిన క్రమంలో పెండింగ్ బిల్లులు ఇవ్వమని అడిగితే ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఏడాది పరిపాలన ముగిసినా పైసా ఇవ్వని కాంగ్రెస్ ప్రభుత్వం తమపై నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడమేగాక అణచివేత ధోరణి సరికాదన్నారు. సత్వరమే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇదే వైఖరి ప్రదర్శిస్తే తాము చేసిన అప్పులకు కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని వాపోయారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు ఉన్నారు. కాగా, పోలీసులు అరెస్టు చేసిన మాజీ సర్పంచ్‌లకు బీఆర్‌ఎస్ నాయకులు మద్దతుగా నిలిచారు.

పశు వైద్యశిబిరం

తరిగొప్పుల: జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని సోలిపూర్ గ్రామంలో మేలు జాతి దూడల ప్రదర్శన, ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 60 పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు మండల పశువైద్యాధికారి శశాంక్‌రెడ్డి తెలిపారు. శిబిరంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ జయపాల్‌రెడ్డి, గోపాల మిత్రలు మహేష్, నాగరాజు, రామకృష్ణ పాల్గొన్నారు.

చేతిరాతతో నైపుణ్యాభివృద్ధి



బహుమతులు అందుకున్న విద్యార్థులతో హెచ్‌ఎం

జనగామ రూరల్ : చక్కటి చేతిరాతతో విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి మెరుగుపర్చుకోవాలని ప్రధానోపాధ్యాయుడు ఎండీ తహసీన్ అన్నారు. గత 20 రోజులుగా వడ్లకొండ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లిష్ హ్యాండ్ రైటింగ్‌పై శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి రోజు ఒక పేరాగ్రాఫ్ ఇంగ్లిష్ పదాలు రాసి చేతిరాతను మరింత మెరుగుపర్చుకోవాలని వారు కోరారు. సోమవారం విద్యార్థులకు నిర్వహించిన పరీక్ష పోటీల్లో నైణ్యం సాధించిన అభిజ్ఞ, దీక్షిత, ఉషశ్రీ, వర్షిత, హర్షవర్ధన్, షారోన్, రేవంత్, రిషి, శ్రీనిధిలకు బహుమతులు ప్రదానం చేశారు. మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అంకుషావలి, పాఠశాల చైర్‌పర్సన్ నామాల సంతోషారాణి, ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మహమ్మద్ ఖలీల్, జి.సునీత పాల్గొన్నారు.

నర్మెట: కేక్ కట్ చేస్తున్న నాయకులు



జనగామ రూరల్: కాంగ్రెస్ లీగల్‌సెల్ ఆధ్వర్యంలో..



బచ్చన్నపేటలో..



ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: ఏఐసీసీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు సోమవారం ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పలు చోట్ల అన్నదానం, పండ్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తెలంగాణ తల్లిగా సోనియా గాంధీని అభివర్ణించారు. ఆయా కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



జనగామ రూరల్: డీసీసీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు



జఫర్‌గఢ్: పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కొడకండ్లలో..



స్టేషన్‌ఘన్‌పూర్: వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు



రఘునాథపల్లి: కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



చిల్పూరులో..

ఆహ్వాన పత్రిక అందజేత



జనగామ: ఈ నెల11వ తేదీన హైదరాబాద్ సిటీ గ్రంథాలయ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ డీసీసీబీ డైరెక్టర్ కేశిరెడ్డి ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ రియాజ్‌కు ఆహ్వాన పత్రికను అందించారు. ఈ సందర్భంగా ఉపేందర్‌రెడ్డిని రియాజ్ శాలువాతో సన్మానించి అభినందించారు. మహేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

స్టడీమెటీరియల్ పంపిణీ

కొడకండ్ల: మండలంలోని మొండ్రాయి ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు వరంగల్ రోటరీ క్లబ్ స్పాన్సర్ చేసిస్కూల్‌ఇన్‌వన్ స్టడీ మెటీరియల్‌ను సోమవారం హెచ్‌ఎం నామిరెడ్డి అశోక్‌రెడ్డి పంపిణీ చేశారు. విద్యార్థుల కోసం కోరిన వెంటనే స్పందించి స్టడీమెటీరియల్‌ను అందించేందు సహకరించిన క్లబ్ కోకన్వీనర్ ధీకొండ నర్సింహరావుకు హెచ్‌ఎం కృతజ్ఞతలు తెలిపారు. ఎస్ఎంసీ చైర్మన్ కృపారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

బచ్చన్నపేట: పాఠశాలలు, వసతిగృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళీకృష్ణ, కేవీపీఎస్ మండల కార్యదర్శి మనోహర్ అన్నారు. మండల కేంద్రంలోని పాఠశాలలను సోమవారం సందర్శించిన వారు విద్యార్థులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అఖిల్, సూర్య, శ్రీధర్ పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలపై ప్రచారం చేయాలి

చిల్పూరు: నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేయాలని చిల్పూరు ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు పిలుపునిచ్చారు. మండలంలోని పల్లగుట్ట గ్రామంలోని ఆయన నివాసంలో సోమవారం ఇటీవల ఎన్నికైన యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఐలపాక మనోజ్‌కుమార్, మండల అధ్యక్షుడు ఇసురం రాజులను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. చిర్ర నాగరాజు, దార రాజు, రత్నాకర్‌రెడ్డి, దార అశోక్‌పాల్ పాల్గొన్నారు.

దీపం అంటుకుని సామగ్రి దగ్ధం



జనగామ: జిల్లా కేంద్రంలోని గణేష్ స్ట్రీట్‌కు చెందిన కుసుమ రాజేశ్వరి ఇంట్లో దేవుని గదిలో దీపం అంటుకుని ప్రమాదవశాత్తు సామగ్రి దగ్ధమైన సంఘటన సోమవారం చోటుచేసుకుంది. దేవుని గదిలో దీపం వెలిగించగా, పక్కనే ఉన్న పేపర్లు అంటుకుని మంటలు చెలరేగి దుస్తులు, సామగ్రి కాలిపోయాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు చేరుకుని ఫైర్ సేఫ్టీ అధికారులను పిలిపించి మంటలను ఆర్పేయడంతో ప్రమాదం తప్పింది.

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

లింగాలఘణపురం: జనగామ–సూర్యాపేట రోడ్డులో నెల్లుట్ల సమీపంలో సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవరుప్పుల మండలం పెద్దతండాకు చెందిన గుగులోతు భిక్యాకు తీవ్ర గాయాలయ్యాయి. భిక్యా ద్విచక్రవాహనంపై జనగామకు వెళ్తుండగా సూర్యాపేట వైపు వెళ్తున్న కారు ఢీకొట్టడంతో కాలు, చేయి విరుగగా జనగామ ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక చికిత్స అనంతరం వరంగల్ ఎంజీఎంకు తరలించారు.

సంక్షిప్త సమాచారం

బియ్యం అందజేత



లింగాలఘణపురం: మండల కేంద్రానికి చెందిన గండి కళ్యాణ్, గుండె పోటుతో మృతి చెందిన కుంటి లక్ష్మయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందారు. కాగా బాధిత కుటుంబాలకు సోమవారం బీఆర్‌ఎస్ నాయకుడు ఎడ్ల రాజు ఒక్కొక్కరికి రూ.50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. గ్రామస్తులు దేవయ్య, బీమయ్య. పక్కీరయ్య, శ్రీనివాసు, అంజయ్య, అజయ్, నాగరాజు, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

రఘునాథపల్లి: స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఈ నెల 27, 28 తేదీలలో జరిగే సీపీఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ఖిలాషాపూర్‌లో సీపీఎం నాయకుడు గొలనుకొండ చక్రపాణి అధ్యక్షతన జరిగిన గ్రామశాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యంతో నిత్యావసర ధరలు విచ్చలవిడిగా పెరుగుతున్నాయన్నారు. అంతకు ముందు ఆయన పార్టీ నాయకులతో కలిసి మహాసభ కరపత్రాలను ఆవిష్కరించారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, సీనియర్ నాయకులు బీమగోని చంద్రయ్య, శాగ యాదగిరి, సులిగల రవి, బక్క ఎల్లయ్య, బత్తోజు రవికుమార్ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

పాలకుర్తి: ఈ నెల 27, 28 తేదీల్లో స్టేషన్‌ఘన్‌పూర్‌లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు విస్తృత ప్రచారం చేశారు. నాయకులు చిట్యాల సోమన్న, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, కొండగాని మల్లేశం, హైమ,నక్క సోంమల్లు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బచ్చన్నపేట: క్రీడలు దేహదారుఢ్యంతో పాటు మానసికోల్లాసాన్ని కలుగజేస్తాయని ఎంపీడీఓ మల్లికారున్, ప్రిన్సిపాల్ బాల అన్నారు. మండలంలోని చిన్నరామంచర్లలో సోమవారం సీఎం కప్ గ్రామీణ క్రీడలను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పీడీ రమాదేవి, గ్రామ కార్యదర్శి భాను ప్రసాద్, మాజీ సర్పంచ్ బాబు రెడ్డి, మల్లసిద్దులు, మల్లేషం వాలీబాల్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

మూడు రోజులు సీఎం కప్ క్రీడలు

రఘునాథపల్లి: కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో నేటి నుంచి 12 వ తేదీ వరకు మూడు రోజులు సీఎం కప్ -2024 క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాసులు సోమవారం తెలిపారు. ప్రజాప్రతినిదులు, యువతీ, యువకులు హాజరు కాగలరని ఆయన కోరారు.

సమస్యలను పరిష్కరించాలి

పాలకుర్తి టౌన్: పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు మాడరాజు సంతోష్, మండల అధ్యక్షుడు యుగందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పంచాయతీ కార్యదర్శులు సంఘం నాయకులు ఎంపీడీఓ రాములు, ఎంపీఓ రవీందర్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతి అందజేశారు. కె చంద్రశేఖర్, చిట్యాల మంజుల, యూ ప్రియాంక, జె సంగీత, గణేష్, పరశరాములు పాల్గొన్నారు.

సన్మానం



దేవరుప్పుల: మండలంలోని సీతారాంపురానికి చెందిన చేనేత కార్మికుడు పెండెం మనోహర్ కుమారుడు ముఖేష్ కుమార్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జూనియర్ సివిల్ జడ్జీగా నియమితులైన క్రమంలో ఆ గ్రామ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకయ్య ఆధ్వర్యంలో సోమవారం సన్మానించి అభినందనలు తెలిపారు. ట్రస్ట్ సభ్యులు పగిడిపల్లి సతీష్,భాషిపాక సుధాకర్, ఆనంతుల శివ కుమార్, పుప్పాల సోమేశ్వర్, దొడ్డి రమేష్, పెండం ఉపేందర్ ఉన్నారు.